క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



తనుమళ్లలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నరేన్

కాజులూరు: మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, తద్వారా సమస్యలకు దూరంగా ఉండవచ్చని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తనయుడు నరేన్ అన్నారు. మండలంలోని తనుమళ్లలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి గురువారం ఆయన భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి భగవంతునిపై భక్తిభావాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు, మాజీ ఎంపీటీసీ సలాది రమణ, పార్టీ నాయకులు దుబాయ్ శ్రీను, యాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చేదోడుగా సహకార సంఘాలు



మండపేటలో సహకార జెండాను ఆవిష్కరిస్తున్న గంగాధర్

కపిలేశ్వరపురం(మండపేట): రైతులకు సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాయం చేదోడుగా నిలుస్తోందని మండపేట వల్లూరి అప్పారావు సహకార సంఘం అధ్యక్షుడు పెంకే గంగాధర్ అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం సహకార సంఘ భవనం వద్ద ఆయన పతాకావిష్కరణ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు చేస్తున్న మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ఆదిరామారావు, రైతులు కొప్పిశెట్టి శ్రీను, గుత్తుల శ్రీను, సహకార సంఘం, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభకు దోహదం చేసే గ్రంథాలయాలు



కపిలేశ్వరపురం గ్రంథాలయంలో వ్యాసరచన రాస్తున్న విద్యార్థులు

కపిలేశ్వరపురం: విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం కపిలేశ్వరపురంలో లైబ్రేరియన్ దానేటి శివకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. పుస్తక పఠనం ప్రాముఖ్యత అంశంపై జూనియర్స్ విభాగంలో, జల సంరక్షణ అంశంపై సీనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. మొత్తం 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులిస్తామని శివకుమారి తెలిపారు.

నేడు టీడీపీ - జనసేన సమావేశం

రామచంద్రపురం: జనసేన–టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం వెంకటాయపాలెంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్టు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆయా పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి అభినందనలు



జ్ఞాపికను అందుకుంటున్న టేకుమూడి బిందుశ్రీ

కాజులూరు: పోలీసు అమర వీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని టేకుమూడి బిందుశ్రీ ప్రథమ స్థానం సాధించింది. ఈ నేపథ్యంలో గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 'లైంగిక వేధింపుల నుంచి మహిళలు, బాలల రక్షణ–సమాజం పాత్ర' అనే అంశంపై ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారని చెప్పారు. జిల్లాలో ఎంపీపీ సెకండియర్ విద్యార్థిని బిందుశ్రీ ప్రథమ స్థానం సాధించి, ఎస్పీ ఎస్ తులసీరామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

రైతుకు సహకారం

- ప్రభుత్వ రైతు పథకాల అమలుపై అవగాహన
- రెండు నియోజకవర్గాల్లో 49 సహకార సంఘాలు
- 1,01,732 ఎకరాల ఆయకట్టు రైతులకు సేవలు
- ఈ నెల 20 వరకూ సహకార వారోత్సవాలు



పడమర ఖండ్రిక సొసైటీ వద్ద ప్రభుత్వ సహకారాన్ని ప్రశంసిస్తూ స్వీట్లు పంచుకుంటున్న రైతులు (ఫైల్)

కపిలేశ్వరపురం: రైతు కష్టజీవి. అతడి కష్టానికి ప్రతిఫలం మొత్తం దేశానికి దక్కుతుంది. అలాంటి రైతుకు వెన్నంటి నిలుస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రైతు భరోసా పథకంతో పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. నిరంతర సేవలో సహకార సంఘాలనూ బలోపేతం చేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి తగిన ప్రాధాన్యమివ్వడంతో ప్రణాళికాబద్ధంగా సాగు సాయం అందుతోంది. రైతు సేవలో వ్యవసాయ సహకార సంఘాలు కీలకంగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 70వ జాతీయ సహకార వారోత్సవాలు జరుగుతున్న తరుణంలో కథనమిది.

రెండు నియోజకవర్గాల్లో 1,01,732 ఎకరాల్లో వరిని, మరికొంత ఆయకట్టులో ఇతర పంటలను సాగు చేస్తున్నారు. ఆరు మండలాల్లో 49 సహకార సంఘాల ద్వారా రైతులకు పరపతి సహకారం అందుతోంది. మొత్తం 47,911 ఎకరాల వరి సాగు అయ్యే మండపేట నియోజకవర్గంలో 21 సహకార సంఘాలున్నాయి. 53,821 ఎకరాలున్న రామచంద్రపురం నియోజకవర్గంలో 28 సంఘాల ద్వారా రైతులు సేవలు పొందుతున్నారు.

సహకార వారోత్సవాలు ఇలా..

ఉమ్మడి జిల్లాల్లోని అన్ని సహకార సంఘాల్లో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు మంగళవారం ప్రారంభం కాగా, ఈ నెల 20 వరకూ కొనసాగనున్నాయి. వీటిని డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పర్యవేక్షిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను రైతులకు తెలియపర్చడం, డిపాజిట్ల సేకరణ, వడ్డీ రాయితీ, రుణాల రికవరీ, కొత్త సభ్యుల చేరిక తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సొసైటీల్లో లభించే సేవలు

ఒక్కో సహకార సంఘం 300కు పైగా రైతులకు రూ.1 కోటి నుంచి రూ.4 కోట్ల వరకూ వ్యవసాయ సంబంధిత స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నాయి. దీర్ఘకాలం పాటు రాయితీపై ఎరువులు, విత్తనాలు విక్రయించాయి. యంత్ర పరికరాల కొనుగోలులో రైతులకు రుణాలు ఇస్తున్నాయి. సహకార సంఘాల్లో తగిన సదుపాయాలను కల్పించి, లావాదేవీలను కంప్యూటరీకరణ చేసే ప్రక్రియ వేగంగా సాగుతోంది. వల్లూరులోని శ్రీసత్యనారాయణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువు కొనుగోలుకు రుణాలు ఇస్తున్నారు. వేటిద్ర సూపర్ మార్కెట్, గోల్డ్‌లోన్ వ్యాపార లావాదేవీలను కొనసాగిస్తూ, రైతాంగానికి చేదోడువాదోడుగా నిలుస్తోంది. సాధారణ విధులతో పాటు జిల్లాలోని 374 ధాన్యం కొనుగోలు కేంద్రాల విధుల్లో సహకార సంఘ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో సహకార సంఘాలివే..

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	సహకార సంఘాలు
రామచంద్రపురం	18,806	08
కాజులూరు	19,382	10
కె.గంగవరం	15,633	10
మండపేట	16,985	06
రాయవరం	14,593	06
కపిలేశ్వరపురం	16,333	09
మొత్తం	1,01,732	49

రైతు వెన్నంటే ప్రభుత్వం



రైతు ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది. రైతు వెన్నంటి నిలుస్తూ.. పెట్టుబడి సాయం అందిస్తోంది. నిరంతర సేవలో సహకార సంఘాలను కీలకంగా వ్యవహరిస్తున్నాయి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలతో పాటు ప్రత్యేక రుణాలను అందించడంతో రైతులకు మేలు కలుగుతోంది.

– పసలపూడి శ్రీనివాస్, రైతు, అంగర

న్యుమోనియాపై అవగాహన అవసరం



పడమర ఖండ్రికలో న్యుమోనియాపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య కార్యకర్త

కపిలేశ్వరపురం: ప్రతికూలస్థితి న్యుమోనియా వ్యాధిపై అవగాహన అవసరమని అంగర, వాకతిప్ప, అచ్యుతాపురం పీహెచ్‌సీల వైద్యాధికారులు వి.రత్నకుమారి, వి.చంద్రమోహ్, కరుణేంద్రకుమారి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాన్స్ కార్యక్రమంలో భాగంగా ఐదేళ్ల లోపు పిల్లల్లో న్యుమోనియా లక్షణాలను గుర్తించే సర్వే కార్యక్రమాలను గురువారం వారు పర్యవేక్షించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ ఐదు రోజులుగా జరుగుతున్న సర్వే ఈ నెల 29 వరకూ కొనసాగుతుందని చెప్పారు. తమ పరిధిలో వైద్య, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు సర్వే చేస్తున్నారన్నారు. పడమర ఖండ్రిక గ్రామ సచివాలయంలో న్యుమోనియా సమావేశంలో వ్యాధిపై ఎంఎల్‌హెచ్‌పీ దేవి, వైద్య ఆరోగ్య కార్యకర్త చెల్లుబోయిన బేబీ, ఆశా కార్యకర్త వైదీవీ లక్ష్మి అవగాహన కల్పించారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి



సమావేశంలో సూచనలు ఇస్తున్న ఎంపీడీవో రామకృష్ణారెడ్డి

కపిలేశ్వరపురం: ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పీఈటీలకు సూచించారు. మండలంలోని 20 సచివాలయాల్లో క్రీడలు నిర్వహించాలని, క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వలంటీర్ల సహకారాన్ని తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు, వలంటీర్లు సమన్వయంతో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, షటిల్ క్రీడలను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో పీఈటీలు మేకా సత్యనారాయణ, ముత్తా సత్యనారాయణ, గుబ్బల వేణుగోపాల్, ఎ.దుర్గా ప్రసాద్, బేగం, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా కార్తిక దీపారాధన రాట ముహూర్తం



మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ



కార్తిక దీపారాధన మహోత్సవానికి చేస్తున్న రాట ముహూర్తం

బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి వేణు

రామచంద్రపురం రూరల్: ప్రసిద్ధి చెందిన ద్రాక్షారామ ప్రసన్నాంజనేయ స్వామి కార్తిక దీపారాధన మహోత్సవాలకు రాట ముహూర్తం గురువారం మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ఘనంగా జరిగింది. ప్రసన్నాంజనేయ బాలభక్త సమాజం ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, హైందవ సత్రం నిర్వాహకులు పైండా సుబ్రహ్మణ్య జగన్నాధ సత్యప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జుత్తుక చిన్నా బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఈ మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ దాతలు సత్తి సుబ్బారెడ్డి, సత్తి సత్తిరెడ్డి, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు నరాల రత్నాలక్ష్మి, కాకా బాబీ, సర్పంచ్‌లు కొత్తపల్లి అరుణ, యల్లమిల్లి సతీష్‌కుమారి, నాగిరెడ్డి సతీష్‌రావు, ఎంపీటీసీ తుమ్మూరి సుబ్బలక్ష్మి, ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు నరాల ఏడుకొండలు, ఎంపీ బోస్ తనయుడు సూర్యప్రకాశ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు పృథ్వీరాజ్, జనసేన నాయకుడు పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీయూపీ పాఠశాలలో తొమ్మిదో తరగతి ప్రారంభం



హైస్కూల్‌ను ప్రారంభిస్తున్న చెల్లుబోయిన నరేన్

రామచంద్రపురం రూరల్: మండలంలోని కాపవరం లో ఎంపీయూపీ పాఠశాలలో తొమ్మిదో తరగతిని గురువారం రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తనయుడు నరేన్ ప్రారంభించారు. సర్పంచ్ యనమదల మంగాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పాఠశాల ఉన్నతికి కృషి చేసిన ఎంపీటీసీ రెడ్యం సతీష్‌ను ఘనంగా సత్కరించారు. నరేన్ మాట్లాడుతూ పాఠశాలను హైస్కూల్ గా అప్‌గ్రేడ్ చేయడంలో సహకరించిన మంత్రి వేణుకు ధన్యవాదాలు తెలిపారు. పరిసర గ్రామాలైన కందులపాలెం, తాడిపల్లి, భావారం, సిరిపురం తదితర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ సహకారంతో సైకిళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ గిసాల శివ, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఎంపీటీసీ తుమ్మూరి సుబ్బలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ, ఉప సర్పంచ్ కొల్లు రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి కడియాల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం ఏడిద విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు రామచంద్రపురం ఈఈ వై.విజయానంద్ గురువారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒకటి వరకూ ఏడిద సీతానగరం, ఏడిద సావరం, ఏడిద కొత్తూరు, సంగమేశ్వరం, బ్రైపాస్ ఏరియా, గుమ్మిలేరు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీవైఈఓ ఫణి

కె.గంగవరం: ప్రతి ఉపాధ్యాయుడు నియమ నిబంధనల ప్రకారం నిబద్ధతతో విద్యా బోధన చేయాలని డీవైఈఓ లక్ష్మీనరసింహ ఫణి అన్నారు. కె.గంగవరంలోని ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. సి, డీ గ్రేడ్ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, వారు చదువుల్లో మెరుగుపడేలా చేయాలని తెలిపారు. అనంతరం వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక, నోట్ బుక్స్ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ నాగరాజు, హెచ్ఎం పి.రాంబాబు, ఉపాధ్యాయులు కేవీవీ సత్యనారాయణ, ఎస్.శర్మ సత్యారావు, తిరుమలరావు, శర్మ, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు మేలు



మండపేట పట్టణ పర్యటనలో పాల్గొన్న తోట పృథ్వీరాజ్

కపిలేశ్వరపురం (మండపేట): వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు కలుగుతుందని పార్టీ యువ నాయకులు తోట పృథ్వీరాజ్ అన్నారు. మండపేట పట్టణం సచివాలయం–2 పరిధిలో గురువారం 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ పర్యటించారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్ మాట్లాడారు. 7, 8 వార్డుల పరిధిలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 8,800 మందికి రూ.26.09 కోట్ల విలువైన లబ్ధి చేకూరిందన్నారు. కుటుంబాల వారీగా జరిగిన మేలును లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, నాయకులు షేక్ అలీఖాన్ బాబా, యర్రగుంట అయ్యప్ప, యరమాటి వెంకన్నబాబు, మందపల్లి సుధాకర్, యార్లగడ్డ సూర్యప్రకాష్, కొడమంచిలి భాస్కరరావు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



కాలేరు గ్రామసభలో మాట్లాడుతున్న ఉప సర్పంచ్ పద్మామణి



కూళ్లలో డీస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన పెట్టా శ్రీనివాస్ తదితరులు

కపిలేశ్వరపురం: రాష్ట్రంలో సంక్షేమ సారథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేదీప్యమానంగా మన్ననలు అందుకుంటున్నారని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కాలేరులో గురువారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జరిగింది. స్థానిక సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీటీసీ టేకి శ్రీసత్యమంజు, ఉప సర్పంచ్ పలివెల పద్మామణి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఏలేటి గంగరాజు మాట్లాడుతూ కాలేరు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. సాంకేతికంగా ఎదురైనా సమస్య తలెత్తితే సచివాలయ ఉద్యోగుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కాశిలేటి వీరబాబు, తాతపూడి విజయ్, సచివాలయ ఉద్యోగులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా పేదలకు సంక్షేమ పథకాలు

కె.గంగవరం: పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్ అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం గురువారం కూళ్ల గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పరితపిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వస్తేనే సంక్షేమ పథకాలు తమకు అందుతాయంటూ ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు. తొలుత గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఎంపీడీవో పిల్లి దుర్గాప్రసాద్ కలిసి అవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు బత్తుల అప్పారావు, యర్రపోతవరం సర్పంచ్ పిల్లి రాంబాబు, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, సొసైటీ అధ్యక్షుడు బాలాజీ, పార్టీ నాయకులు రెడ్డి జయరాజు, కోటి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



పాణంగపల్లి ఆర్‌బీకే వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం

కె.గంగవరం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఓ బలుసు రవి, సర్పంచ్ దిక్కల సునీత గోపాలం అన్నారు. మండలంలోని పాణింగపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు వెల్ల అచ్యుతరామప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, కేంద్రాల వద్దనే అమ్మాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీరామ్, సీతాపూడి కొండ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాన్ని సహించం



విలేకరులతో మాట్లాడుతున్న వంగా శ్రీనివాస్

కపిలేశ్వరపురం: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుతో పాటు ఇతర వైఎస్సార్ సీపీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని పార్టీ అంగర, పడమర ఖండ్రిక గ్రామాల నాయకులు పేర్కొన్నారు. అంగరలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో పడమర ఖండ్రిక మాజీ సర్పంచ్ వంగా శ్రీనివాస్, అంగర ఉపసర్పంచ్ యర్రా వీరన్నబాబు, పార్టీ నాయకులు కవల శ్రీనివాస్, వాసంశెట్టి వాసు, పసలపూడి శ్రీనివాస్, చింతా పెద్దకాపు మాట్లాడారు. వైఎస్సార్ సీపీ విధానాలపై, నేతలపై, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అంగరకు చెందిన టీడీపీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ నాయకుడు పుల్లల శ్రీనివాస్ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రాజకీయంగా ఎదుర్కొలేకనే అంగర, పడమర ఖండ్రిక గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఆ గ్రామాల్లో సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసేలా పుల్లల శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఓ సెక్షన్ సంఘటనను పార్టీకి ఆపాదించడం మానుకోవాలన్నారు. ఎమ్మెల్సీ తోటపై తప్పుడు ప్రచారం చేసే సహించేది లేదన్నారు. మూడు సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన వేగుళ్ల జోగేశ్వరరావు ఆ గ్రామాలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. ఎమ్మెల్సీ తోట చేపట్టిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధమన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రామ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని స్టేషన్ రోడ్డులో పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. నాయకుడు జానకిరామయ్య అధ్యక్షత వహించారు. దొరబాబుతో పాటు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మానేపల్లి అయ్యాజీవేమా, జిల్లా ఇన్‌చార్జి పొట్టూరి రామెల్లానరావు, ఆదికవల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రి చిట్టిబాబు, నాయకుడు కోన సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కూళ్లను సందర్శించిన చైల్డ్ రైట్ కమిషన్ సభ్యురాలు



ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆదిలక్ష్మి

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర చైల్డ్ రైట్ కమిషన్ సభ్యురాలు బి.ఆదిలక్ష్మి మండలంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్, మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలను గురువారం సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ వివక్షత, బాలల చట్టాలు, యుక్త వయస్సులో ఆప్రమత్తంగా ఉండాల్సిన అంశాలు తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వి.శ్రీనివాసు, లక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓ వరాహలక్ష్మి, సూపర్‌వైజర్లు అమ్మాజీ, కళ్యాణి, వెల్ఫేర్ అసిస్టెంట్లు దీకొట్ల అప్పారావు, గంజా లోవప్రసాద్, మహేశా పోలీసులు అనిశెట్టి నందిని, రెడ్డి మాణిక్యాంబ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.